మాదిగలను విస్మరిస్తున్న కాంగ్రెస్

- మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య
- నల్లగొండలో మాదిగ సైన్యం జిల్లా కార్యాలయం ప్రారంభం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య

నల్లగొండ రూరల్, జూన్ 26 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను విస్మరిస్తున్నదని మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ మాదిగ సైన్య కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం మంత్రి వర్గంలో, పార్లమెంట్‌లో గాని మాదిగలకు న్యాయం చేయలేదని ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ మాదిగలకు అన్ని విధాలుగా అండగా నిలిచి ఉన్నతమైన పదవులు కేటాయించి గౌరవించారని గుర్తు చేశారు. టీఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జంపాల జానయ్య బాబు , కత్తుల రవి మాదిగ, నాగరాజు, రాణి, లలిత, మహేశ్, కమల,స్వప్న, శోభ, శివగిరి,నరేశ్ పాల్గొన్నారు.

మహిళా సంఘాలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి
- స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశం

కలెక్టర్‌కు నారాయణరెడ్డికి బుట్టను అందిస్తున్న మహిళలు

నీలగిరి, జూన్ 26 : గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రభుత్వ ఫలాలను నిరుపేదలకు అందించడంలో ముందుండాలని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు. జిల్లా సమాఖ్య భవనంలో బుధవారం పేదరిక నిర్మూలనపై మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మహిళా సంఘాలకు అప్పగించినందున వాటి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో అవకాశం ఉన్న వనరుల ఆధారంగా మండలాల వారీగా యూనిట్లను ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో ఎదుగాలని తెలిపారు. వ్యక్తిగతంగా యూనిట్లు ఏర్పాటు చేసే విషయమై ఆలోచించాలని, ప్రతి మండలంలో ప్రతి గ్రామం నుంచి ఒక వ్యాపారవేత్త తయారయ్యేలా మహిళా సంఘాలు బలోపేతం కావాలన్నారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, పాడి గేదెలు, మీ-సేవ కేంద్రాలు, కస్టం హైరింగ్ సెంటర్లు, అల్లికలు లాంటివి నిర్వహిస్తున్న ఈ పనుల్లో నాణ్యతతో పాటు, లక్ష్యాలను పెంచాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, జిల్లా సమాఖ్య ప్రతినిధులు మహిళలుపాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులను తప్పలు లేకుండా పరిష్కరించాలి

- కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నీలగిరి, జూన్ 26: ధరణి దరఖాస్తులను తప్పులు లేకుండా జాగ్రత్తగా పరిష్కరించాలని కలెక్టర్ సీ.నారాయణరెడ్డి తాసీల్దార్లకు సూచించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంపై బుధవారం తాసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి దరఖాస్తుకు ఆర్‌ఎస్‌ఆర్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎక్కడైనా కుటుంబ తగాదాలకు సంబంధించి సమస్య వస్తే ఆధారాలతో సహా నమోదు చేయాలన్నారు. ప్రజావాణిలో భూములకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు వచ్చే శనివారం నాటికి పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. సర్వేకి సంబంధించి వచ్చిన ఫిర్యాదులను ప్రత్యేకంగా వేరు చేసి సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌తో, రెవెన్యూ అదనపు కలెక్టర్ ద్వారా 15 రోజుల్లో వాటిని పరిష్కరించాలన్నారు. ధరణి దరఖాస్తులను ప్రతిరోజు కొన్ని మండలాల వారీగా ఫైళ్లను తనిఖీ జరుగుతున్నదని, ఇప్పటివరకు 2 డివిజన్లలో మండలాల వారీగా ఫైళ్లు తనిఖీ పూర్తయిందని, మిగిలిన డివిజన్లలో సైతం పరిశీలిస్తానని తాసీల్దార్లు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంపై మండలాల వారీగా తీసుకుంటున్న చర్యలను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కలెక్టర్‌కు వివరించారు.

గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు అందించండి

- పీఏపల్లి సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల మొర

పీఏ పల్లి: మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి

పెద్ద అడిశర్లపల్లి, జూన్ 26 : మండలంలోని పలు గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు పూర్తిగా అందడం లేదని, సరిపడా నీళ్లు రాకపోవడంతో బోరు నీళ్లు తాగాల్సి వస్తుందని ప్రజాప్రతినిధులు మిషన్ భగీరథ అధికారులకు మొర పెట్టుకున్నారు. పీఏపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు గ్రామాల్లో వైకుంఠ ధామానికి విద్యుత్ సరఫరా చేయాలని పంచాయతీ కార్యదర్శులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఆరు ప్రభుత్వ పాఠశాలలో మూత పడే అవకాశం ఉన్నందున అధికారులు,ప్రజాప్రతినిధులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు. ఎంపీటీసీ లకు చివరి సర్వసభ్య సమావేశం కావడంతో ఐదేండ్లు సహకరించిన ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఆర్వపల్లి సరితా, ఎంఈఓ రాము పాల్గొన్నారు.

డాక్టర్ వెంకట్‌రెడ్డికి వైద్య రత్న అవార్డు

డాక్టర్ పాల్వాయి వెంకట్‌రెడ్డికి సన్మానం

పెద్దఅడిశర్లపల్లి, జూన్ 26 : గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్యం అందిస్తున్న సూర్య ఆసుపత్రి అధినేత డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి జాతీయ వైద్య రత్న అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన కార్యక్రమంలో అకాడమీ జాతీయ చైర్మన్ నల్లా రాధాకృష్ణ అవార్డు అందజేశారు. అవార్డును స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సేవలో మరింత ముందుకు వెళ్తానని డాక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

- జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం
- మండలకేంద్రాల్లో ర్యాలీలు
- పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మిర్యాలగూడ : అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

త్రిపురారంలో విద్యార్థుల మానవహారం

మిర్యాలగూడ , జూన్ 26 : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని మండల కేంద్రాల్లో పోలీస్, ఎక్సైజ్, వైద్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాల్గొన్నారు. మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ర్యాలీలో డ్రగ్స్ రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ తాగే వారి, వ్యాపారం చేసే వారి వివరాలు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అలాగే ప్రతి పాఠశాలల్లో, కళాశాలల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, సీఐలు నాగార్జున, సుధాకర్, వీరబాబు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండలకేంద్రంలో సేనో టు డ్రగ్స్ పేరుతో పట్టణంలో పోలీసులు ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సీఐ ధనుంజయ్య గౌడ్,ఎస్ఐ రాంమ్మూర్తి, హెచ్ఎం రమావత్ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పాలొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలో ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులు, యువత, వ్యాపారస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఆవగాహన కల్పించారు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండల కేంద్రంలో పెద్దదేవులపల్లి అడ్డరోడ్డు నుంచి సెంటర్ వరకు విద్యార్థులు, నాయకులు, అధికారులు, ప్రజాసంఘాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.వీరశేఖ, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, జానయ్య, శ్రీనివాస్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : కట్టంగూర్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్.శ్రీను తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఉన్నత పాఠశాల హెచ్ఎం అంబటి అంజయ్య, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తిప్పర్తి : మండల కేంద్రంలో ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కనగల్ మండలకేంద్రంలో మానవహారంలో పాల్గొన్న విద్యార్థులు, ఎస్ఐ, ఉపాధ్యాయులు

మునుగోడు: యువతకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

నల్లగొండలో ప్లకార్డును ప్రదర్శిస్తున్న చిన్నారి

నిడమనూరు : విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్.ఐ. గోపాల్ రావు

కట్టంగూర్‌లో ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐ శ్రీను, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

చిట్యాల : విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

కొండమల్లేపల్లి : అవగాహన ర్యాలీలో పాల్గొన్న సీఐ ధనుంజయ్యగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

దామరచర్ల : ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు, ఎస్ఐ రవికుమార్

నకిరేకల్, మాడ్గులపల్లి ర్యాలీల్లో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

రాష్ట్రంలో కరువు విలయతాండవం

- రైతులను మభ్యపెట్టడానికి రుణమాఫీ పేరుతో డ్రామాలు
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, జూన్ 26 : ఆరు మాసాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో కరువు విలయతాండవం వేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కట్టంగూర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక ఉదయ సముద్రం, అయిటిపాముల రిజర్వాయర్లతో పాటు కుంటలు, చెరువుల్లో నీరులేక గ్రామాల్లో ప్రజలు, రైతులు అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు బీఆర్ఎస్ పాలనలో ఎండ, వానకాలాల్లో నియోజకవర్గంలోని రామన్నపేట నుంచి కేతేపల్లి వరకు చెరువులు, కుంటలు నింపి రైతులకు సాగునీరందించినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పాతరోజులు తలపిస్తున్నాయని, 30 ఏండ్ల క్రితం కరెంట్ లేక చీకటి రోజులు ఎలా ఉన్నాయో నేడు రాష్ట్రం అంధకారంతో నెట్టబడిందన్నారు. కేసీఆర్ ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతుబంధు ఇవ్వడంతో పాటు రుణమాఫీ చేశారని, సీఎం రేవంత్ రెడ్డి రైతులను మభ్యపెట్టి మోసం చేయడానికి రెండు లక్షల రుణమాఫీ అనే డ్రామాలాడుతున్నాడని విమర్శించారు. చరిత్రలో ఎక్కడ కూడా ఆరు నెలల కాలంలో ఇంత చెడ్డ పేరు తెచ్చుకున్న ప్రభుత్వ ఏదన్నా ఉందా అంటే.. అది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంట్రాక్టర్లు, బిల్డర్లు, వ్యాపారస్తుల వద్ద నుంచి రూ. 30వేల కోట్లు దండుకొని రూ.10వేల కోట్ల వరకు కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దలకు పంపించారని కాంగ్రెస్ నాయకులే కథలు కథలుగా చెప్పుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, గతంలో దవాఖానాల్లో ఏర్పాటు చేసిన జనరేటర్లు మూగబోవడంతో పేదవానికి వైద్య అందడంలేదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిం చే రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారనని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలను స్టేషన్లలో పెట్టి కొట్టించడం, బెదిరించడం, దౌర్జన్యాలు చేస్తున్నారని ఇలాంటి బెదింపులకు భయపడేది లేదన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ పరంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జడ్పీటీసీ తరాల బలరాములు, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోగుల నర్సింహ, ఎంపీటీలు ఎడ్ల పురుషోత్తం, నలమాద వీరమ్మాసైదులు, కోఆప్షన్ సభ్యులు జానీ పాషా, నాయకులు పెద్ది బాలనర్సయ్య, గుండగోని రాములు, రెడ్డిపల్లి మనోహర్, నర్సింగ్ రవి, రాజకొండ యాదయ్య, వడ్డె సైద్దిరెడ్డి, ఐతగోని సైదులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి: సీఐటీయూ

ధర్నాలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి

నీలగిరి, జూన్ 26 : రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. జీఓ నంబర్ 1037లో ప్రతిపాదించిన మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పగించే నిర్ణయాలను ఉపసంహరించుకోవాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎన్ఎంఆర్ ఫిక్స్ పే కార్మికులను పర్మనెంట్ చేయాలని అప్పటి వరకు వారికి రూ. 21వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దండెంపల్లి సత్తయ్య, నల్ల వెంకటయ్య, గుండమల్ల శ్రీనివాస్ పెరిక కృష్ణ, సైదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: డీఈఓ భిక్షపతి

నల్లగొండ రూరల్, జూన్ 26 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తున్నదని డీఈఓ భిక్షపతి అన్నారు.మండలంలోని జీకే అన్నారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను బుధవారం ఆయన పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం, విద్యార్థుల నైపుణ్యాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల సంఖ్య పెరుగుతుందన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎస్సీ బాలుర హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

నాంపల్లి, జూన్ 26 : ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వార్డెన్ గుండాల లింగయ్య తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో 3 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లు కోసం అన్ని కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కనగల్ పీహెచ్‌సీలో మందుల కొరత తీర్చాలి : ఐద్వా

నల్లగొండ సిటీ, జూన్ 26 :కనగల్ పీహెచ్‌సీలో మందుల కొరతను తీర్చాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం పీహెచ్‌సీలో సమగ్ర సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీహెచ్‌సీకి నిత్యం నిరుపేదలే వైద్యానికి వస్తుంటారని దవాఖానలో ఏ ఒక్క రోగానికి కూడా సరియైన మందులు అందుబాటులో లేవన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సుల్తానా, లలిత, మంజుల, లింగమ్మ ఉన్నారు.

నీట్‌లో అక్రమాలను నిరసిస్తూ కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

రామగిరి, జూన్ 26: నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. నీట్ పేపర్ లీక్ దోషుల కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఖైదీల్లో పరివర్తన వచ్చేలా కృషి చేయాలి

- జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా

డీజీ సౌమ్యమిశ్రాకు మొక్కను అందించి స్వాగతం పలుకుతున్న సూపరింటెండెంట్ దేవ్లా

నీలగిరి, జూన్ 26 : ఖైదీల్లో మార్పు వచ్చేలా జైళ్లు ఉండాలని జైళ్ల శాఖ డీజీ సౌమ్యమిశ్రా అన్నారు. జిల్లా కేంద్రంలోని జైల్ ను బుధవారం ఆమె ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. జైలు పరిసరాలను పరిశీలించి లోపల పరిశుభ్రతపై ఆరా తీశారు. ఖైదీల రోజువారి విధివిధానాలు, నిరుపేదలకు ప్రభుత్వం తరుపున నియమించే న్యాయవాదుల నుంచి అందుతున్న సేవలను ఆడిగి తెలుసుకున్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ శిక్షను అనుభవిస్తూ పనులు చేస్తున్న ఖైదీలకు ఇస్తున్న కూలీ సరిపోవడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా జైలులో తయారయ్యే ప్రభుత్వ అవసరాలకు వినియోగించే వస్తువులను పెద్ద ఎత్తున అందించేందుకు తగిన ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ఈవీఎంలు భద్రపరిచేందుకు ఉపయోగించే స్టాండ్‌లు, ఇతర బాక్స్‌ల తయారీని మరింత బలోపేతం చే యాలన్నారు. అంతకుముందు కలెక్టర్ సీ.నారాయణరెడ్డి అమెను మర్యాద పూర్వకంగా కలిసి పూలబోకె అందజేశారు. జైలు శాఖ సిబ్బంది ఆమెకు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీ ఎన్. మురళీబాబు, జైలు సూపరింటెండెంట్ ఎల్. దేవ్లా, సబ్ జైలు అధికారులు ఎస్.శోభన్‌బాబు, నరేశ్, వెంకట్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.

4.92 కోట్ల వ్యయంతో నందికొండ బడ్జెట్

నందికొండ: వివరాలను వెల్లడిస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

నందికొండ, జూన్ 26 : నందికొండ మున్సిపాలిటీ 2024-25 సంవత్సరానికి రూ. 4.92 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమలకొండ అన్నపూర్ణ అధ్యక్షతన బుధవారం నందికొండ మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ట్యాక్స్, నాన్ ట్యాక్స్ కింద 1,04,075 కోట్లు, గ్రాంట్స్ కింద రూ.3.85 కోట్లు మున్సిపాలిటీకి సమకూరగా, ఈ నిధుల్లో రూ.93.67 లక్షలు మున్సిపల్ సిబ్బంది వేతనాలు, డెవెలప్‌మెంట్ వర్క్స్ కింద రూ.3.85 లక్షల నిధులు ఖర్చు చేయనున్నట్లు, రూ.11.08 లక్షల మొత్తం మిగులు బడ్జెట్‌గా రూపొందించారు. ఈ సమావేశాల్లో మున్సిపాలిటీల్లో మౌలిక వసతులు డ్రైనేజి, నీటి వసతుల కల్పనకు కేటాయించాలని బీఆర్ఎస్ కౌన్సిలర్ రమేశ్‌జీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ నాగరాణి, కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఆర్థిక సాయం

శాలిగౌరారం, జూన్ 26 : మండలంలోని మనిమద్ది గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అంతటి రాంబాబు, శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రూ.10వేలు పంపించగా మాజీ జడ్పీటీసీ ఐతగోని సునీతావెంకన్నగౌడ్ బుధవారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అంకర్ల పున్నమినాగులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

NAME CHANGE
I, VINJAMOORI SHIVAJI S/O. VINJAMOORI LAKSHMAIAH (OLD NAME) R/o. H.No.6-6-136/305, SAI POOJA RESIDENCY, RAVINDRA NAGAR COLONY, NALGONDA TOWN AND DISTRICT, TELANGANA STATE. 508001, I HAVE CHANGED MY NAME AS VINJAMURI SHIVAJI S/o. VINJAMURI LAXMAIAH (NEW NAME)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సూర్యాపేట జిల్లా కేంద్రం
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | నార్కట్‌పల్లి : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తుంగతుర్తి : 9182777638

NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204
WALK-IN INTERVIEW
Teachers for Mathematics (High School & Primary) – B.Ed Graduates in relevant subjects having minimum of 2 years' experience in a reputed School.
Candidates meeting the above criteria may walk-in for an interview, with their testimonials between 8.30 am and 5.00 pm on 28th & 29th June 2024 (Friday & Saturday) at NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.
Contact No: +91 9490436818 or +91 7997991494.